తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం 23 అక్టోబర్ 2024
పేజీలు : 20

## బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా - మిగతా2లో

# ఎన్ఐసీకి చేతికి ధరణి పోర్టల్

హైదరాబాద్

గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది ఎన్ఐసీ. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం - మిగతా2లో

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

హైదరాబాద్

గ్రేటర్ రాజకీయాల్ని మూసీ నది అంశం అట్టుడికిస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది . మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూసీ ప్రక్షాళన జరగాల్సిందే అని విపక్షాలకు సవాళ్లు విసురుతుండటం చర్చనీయాంశంగా మారిందితెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని - మిగతా2లో





## తీవ్ర తుఫానుగా వాయుగుండం

హైదరాబాద్

తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురు స్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ - మిగతా2లో

## బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు.

## ఎన్ఐసీకి చేతికి ధరణి పోర్టల్

-మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఎదురు దెబ్బ తగిలింది. 39 స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్‌కు గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రమే ఊరట లభించింది. గ్రేటర్లో అధికార కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యమే లభించలేదు. బీజేపీ సైతం గోషామహల్ సీటుతోనే సరిపెట్టుకుంది. ఎంఐఎం గెలుపొందిన స్థానాలు మినహా అన్నీ బీఆర్ఎస్ సొంతం చేసుకుంది. తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అకాల మరణంతో కంటోన్మెంట్ సెగ్మెంటుకి జరిగిన బైపోల్స్‌లో కాంగ్రెస్ ఖాతా తెరిచి బీఆర్ఎస్ సిట్టింగు సీటుని గల్లంతు చేసింది. అప్పటికే ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి దానం నాగేందర్ కాంగ్రెస్ పంచకు చేరారు. మరికొందురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ని వీడడానికి రెడీగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తాను పార్టీ మారలేదని బహిరంగ ప్రకటన చేసినా.. ఆయన పార్టీ మారిపోయారని గులాబీ నేతలే రచ్చ చేస్తున్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య గ్రేటర్లో పార్టీ పట్టు నిలుపుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా తయారైంది.. ఆ క్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తమ ఉనికి కోసం పాకులాడుతున్న గులాబీ పెద్దలకు మూసీ, హైడ్రా అంశాలు అయాచిత వరాలుగా మారాయి.మూసి అంశాన్నే బేస్ చేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేయాలని చూస్తుంది. హైదరాబాద్ శ్రేయస్సు, భవిష్యత్తు అవసరాల కోసం మూసీ ప్రక్షాళన జరగాలని కాంగ్రెస్ సర్కారు పట్టుదలతో ఉంది. అయితే అది ప్రక్షాళన కాదు మూసీ సుందరీకరణ అంటూ, ప్రభుత్వ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసమే ఇదంతా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. అయితే మూసి రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయింది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే.. ఆ విషయాన్ని తెరమరుగు చేసే విధంగా మూసీ బాధితులకు అండగా నిలుస్తామంటూ గులాబీ నేతలు హడావుడి



మొదలుపెట్టారు.ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతంలో బాధితుల పరామర్శ పేరుతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు మూసీ అంశాన్ని రగిలిస్తూనే ఉండాలని . మూసీ పరివాహక ప్రాంత నియోజకవర్గ ఎమ్మెల్యేలు రోజుకొకరు ఆ ప్రాంతాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ ఆదేశాలు జారీ చేసింది. ఇదే ఆంశంపై గ్రేటర్ పరిధిలో భారీ బహిరంగసభ పెట్టేందుకు ప్లాన్ చేస్తుంది గులాబీ పార్టీ.మరోవైపు బీజేపీ కూడా మూసీ అంశంతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తుంది . ఈ నెల 23, 24న మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకంగా ఎంపీ, ఎమ్మెల్యేలతో మూసి పరీవాహక ప్రాంతాలలో పర్యటిస్తామని, అలాగే 25 న పెద్ద ఎత్తున ధర్నా చేయబోతున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతాల్లో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ వంటి ముఖ్యనేతలందరూ పర్యటిస్తున్నారు.గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రెండో స్థానాన్ని దక్కించుకున్న బీజేపీ.. ఈసారి మేయర్ పీఠం సాధించేలా పావులు కదుపుతుంది. అందులో భాగంగానే మూసీ అజెండాగా ప్రజల్లోకి వెళ్లుతూ.. మేజార్టీ స్థానాలను సాధించాలనే లక్ష్యంతో కార్యచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. మొత్తానికి గ్రేటర్ ఎన్నికల పుణ్యమా అని మూసీ వ్యవహారమే అన్ని పార్టీలకు పొలిటికల్ అజెండాగా మారిందిప్పుడు.

# ఆనాడు కార్యదర్శి..ఈనాడు టీచర్

**పాపన్నపేట,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

గత 2018 డీఎస్సీలో ఒక్క మార్కుతో ఉద్యోగం చేజారింది.అధైర్యపడకుండా ఓ వనిత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గా ఉద్యోగం సాధించింది.వివరాల లోకి వెళితే అరిగే నాగరాణి భర్త సురేష్ ఎల్లాపూర్ గ్రామం.వీరి వివాహం 2011లో జరిగింది.ఆమె తల్లి దండ్రులు సద్గుణ,శివరాములు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన వారు.కాగా ఆమె సంగారెడ్డిలో డిఎడ్,మెదక్ లో బిఎస్సీ,బిఎడ్ వరకు చదివింది.2019 లో గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించి గాజులగూడెం గ్రామంలో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించింది.ఈసందర్భంగా 2024 డిఎస్సీ ఉపాధ్యాయ పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయిలో 74 వ ర్యాంక్ తో ప్రతిభ చాటింది.ఓ వైపు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ,ఉపాధ్యాయుడైన భర్త సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం శ్రమించి విజయ లక్ష్యాన్ని చేరుకుంది.నేడు టేక్మాల్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్య పాఠాలు బోదిస్తుంది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ



పట్టుదలతో నిరంతరం శ్రమిస్తే విజయం సాధించవచ్చని తెలిపారు.

# పెద్ద శంకరంపేట లో ఉపాధ్యాయుల నిరసన

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట్ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఎ ల ను వెంటనే విడుదల చేయాలని తపస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద శంకరంపేటలో మంగళవారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇతర అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజరి రవి కాన్సిరామ్ జాదవ్.ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేశ్వర్ మారుతి . రాణి భారతి ఉషారాణి. సుధీర్ రాధాకృష్ణ గోపి ప్రసన్న సాయ గౌడ్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు....




# రైలాపూర్ గ్రామంలో ట్రైనీ ఐఏఎస్ ల పర్యటన



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 22**

మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో మంగళవారం రోజున ట్రైనీ ఐఏఎస్లు పర్యటించారు పర్యటనలో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యటించి విద్యార్థులతో మాట్లాడారు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి ఆరా తీశారు



గ్రామంలో వేసిన ముగ్గులను వీక్షించి హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్లు యోగేష్ కుమార్ హిట్టేస్ కౌండిల్యాల ఆశిష్ కుమార్ మొహిబుల్లా అన్సారి సౌవిక్ ఎంపీడీవో శ్రీనివాస్ ఏపీఓ పుణ్యదాస్ పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రాజగోపురంలో..ఎమ్మెల్యే

**పాపన్నపేట,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు రాజగోపురంలో అమ్మవారిని దర్శించుకున్నారు.పలు మొక్కులు చెల్లించారు.అర్చకులు పార్థివ శర్మ ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.వనదుర్గా ప్రాజెక్ట్ నిండి ప్రధాన ఆలయం ముందు నుండి నీటి ప్రవాహం కొనసాగుతుంది.భక్తులకు రాజగోపురం లోనే మాత దర్శనం కల్పిస్తున్నారు.



# విద్యుత్ కంచెలతో ప్రమాదం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని తమ పంట పొలాలను అడవి పందుల బారి నుండి కాపాడుకోవడానికి విద్యుత్ ఫెన్సింగ్ అమర్చుకోవడం చట్టబద్ధ నిషేధమని పెద్ద శంకరం పేట ఏఈ యాసీన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. వరి పొలాల చుట్టూ విద్యుత్ కంచ అమరచడం వలన రైతుల ప్రాణాలు మూగజీవుల ప్రాణాలు పోతాయని దీనివల్ల ప్రాణ నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.. అందువల్ల వరి పంట పొలాల వద్ద ఎలాంటి విద్యుత్ కంచెలకు కరెంటు పెట్టవద్దని తెలిపారు.. ఎవరైనా రైతులు కరెంటు ఫెన్సింగ్ కు తగిలి విద్యుత్ షాక్కు గురైన చట్టపరమైన చర్యలు తీసుకోబడనని పెద్ద శంకరంపేట విద్యుత్ ఏఈ సూచించారు...

# గంజాయి పాత నేరస్తులకు సిఐ ఎస్సై కౌన్సిలింగ్




**సిర్గాపూర్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం గంజాయి పాత నేరస్థులకు కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై నుంచి మంచిగా ఉండాలని ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, మళ్ళీ ఏదైనా నేరం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని, కొత్త చట్టాలు కఠినంగా ఉంటాయన్నారు. అలాగే నేరాలు చేసి జైలుకు వెళ్ళడం ద్వారా కుటుంబం, పిల్లలు విధినా పడుతుందన్నారు. పాత నేరస్థులు ఇకపై నుండి సక్రమంగా నడుచుకుంటామన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

**అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 22:**

ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరం వెంకటేష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో మంగళవారం ఉదయం 5 గంటలకు అలంపూర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల హాజరును మున్సిపల్ చైర్ పర్సన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భముగా మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ మాట్లాడుతూ వార్డులలో ఉన్నటువంటీ చెత్త చెదారంను ఎప్పటికపుడూ తొలగిస్తు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కార్మికులకు సూచించడం జరిగింది. పారిశుధ్య కార్మీకులు,డ్రైవర్లు సమయపాలన పాటీంచాలనీ తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యం చెయవద్దని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోపాటు శానీటరీ ఇన్స్ పెక్టర్ సామేలు, పారిశుద్ధ కార్మీకులు ఉన్నారు.

# పిఆర్ సి, డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-తపస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు**
**-టిపియుఎస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు రవి కుమార్**



**తాండూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డి.ఏలు, పిఆర్సితో పాటు ఇదివరకు చెల్లించాల్సిన బకాయి బిల్లులను సాధించుకోవడం కోసం తపస్ (టిపియుఎస్) ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మగ్రహ దీక్ష చేపట్టేందుకు నిర్ణయించడం జరిగిందని టిపియుఎస్ ఉపాధ్యాయ సంఘం తాండూర్ మండల అధ్యక్షుడు సుంకరి రవి కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు . అందులో భాగంగానే మంగళవారం రోజు పాఠశాలలో విధులు నిర్వహిస్తూనే భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించెంత వరకు నాలుగు విభిన్న కార్యక్రమాలు చేపట్టేందుకు తపస్ ఉపాధ్యాయ సంఘం నిర్ణయం తీసుకోవడంతో తాండూర్ మండలం చెంగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మరి నీ కార్యక్రమాలు విడతల వారిగా చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో చెంగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్స్య నాయక్, తపస్ ఉపాధ్యాయ సంఘం తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి కరణం వినోద్ కుమార్, జిల్లా బాధ్యులు మాణిక్ రావు, ఆనంద్, బాలబోయిన కవిత ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తాం

**-సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్ సుదీర్,**



**తాండూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :-**

వికారాబాద్ జిల్లా తాంద్ర మండలం చింతామణి పట్నం గ్రామంలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ పరిశీలించారు. మంగళవారం రోజు గ్రామములో ఇదివరకు చేపట్టిన సిసి రోడ్డు పనులు జరిగాయా లేదా అనే దానిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ పంచాయతీరాజ్ డిప్యూటీ డిఈ నాగభూషణం, యంపిడిఓ విశ్వ ప్రసాద్, ఏఈ నందిని,తదితర అధికారులు కాంట్రాక్టర్లు ఉన్నారు.

# రాయిలపూర్ ఉన్నత పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 22**

ఉపాధ్యాయులకు అందవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, డి ఏ లను మరియు పిఆర్సి లను వెంటనే ప్రకటించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరకాలం అవుతున్న ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ రద్దు విషయాన్ని మర్చిపోవడం,డి ఏ లను, పిఆర్సిలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్షణమే చేస్తామని, పిఆర్సి ఇస్తామని చెప్పి సంవత్సరకాలం గడుస్తున్న ఇంతవరకు నాలుగు DA లు పెండింగ్ లో ఉన్న కనీసం ఒక్క డీఎని కూడా ఇవ్వలేదు,ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బిల్లలను చెల్లించకపోవడంపై TPUS (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పెండింగ్ DA లు , PRC నీ వెంటనే చెల్లించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాయిలపూర్




ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్లలో బీఆర్ఎస్ ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చింది

**-గత ప్రభుత్వ హయాంలో నాయకులు తప్ప సామాన్యుడు బాగుపడలేదు**
**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు**

**కౌడి పల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 22**

గడిచిన 10 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్ని ఇండ్లు మంజూరు చేసిందో రైతుల రుణమాఫీ ఏ మేరకు చేసిందో బహిరంగ సవాలుకు సిద్ధంగా ఉండాలని బిజెపి టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మంగళవారం ఆయన మండల పరిధి ధర్మసాగర్ గేటు వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అంచలంచలుగా అమలు చేస్తుంటే ప్రజాదరణ చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసిందని ఎంతమంది రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిందని ఆయన ప్రశ్నించారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం నాయకులు మాత్రమే అక్రమంగా సంపాదించారని బూదోపిడి ఇసుక దందా కాంట్రాక్టులు ఇలా ఎన్నో అవినీతి కి పాల్పడిందని




అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 10 నెలలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని నవంబర్ ఒకటవ తారీఖు కదా రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు అలాగే క్రమంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చి వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి రఘు రాములు పోచ గౌడ్ కోర్ర శీను నాయక్ సత్యనారాయణ కృష్ణ రాజు లక్ష పతి ఎర్ర శీను సత్యనారాయణ గోవిందుపల్లి రాజు పాల్గొన్నారు

# పరిగిలో ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

**- కొమరం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి**
**- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు**

**పరిగి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో మంగళవారం కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరం భీం భూమి కోసం ముక్తి కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతోటి పోరాడి ముందుకెళ్లిన మహనీయులు మనమందరము ఆయనను స్మరించుకొని కొమరం భీం లా తిరగబడే విధంగా మన హక్కుల సాధన కొరకై ముందుకు కదలాలని ఇలాంటి మహనీయుల జయంతులు జరుపుకుంటేనే వారి గురించి మనకు తెలుస్తుందని భావితరాలకు కొమరం భీం జీవిత చరిత్ర తెలియజేయాలని ముజాహిద్ పూర్ మాజీ సర్పంచ్ ఆనంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్,ముజాహిద్ పూర్ మాజీ సర్పంచ్ ఆనంద్, సేవాలాల్ సేన జిల్లా సలహాదారులు బాలకృష్ణ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, పరిగి మండల అధ్యక్షులు అనిల్ నాయక్, సేవాలాల్ సేన తులసి రామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, గిరిజన విద్యార్థి సంఘం కమిటీ సభ్యులు రమేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# టేకుల గడ్డ తాండ పాఠశాలను సందర్శించిన ఎం పి ఓ

**బొంరాస్ పేట అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:**

మండల పంచాయతీ ఆఫీసర్ మహేష్ కుమార్ టేకులగడ్డ తాండ ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారికి ఉన్న ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు ,పాఠశాల పనితీరు,మధ్యాహ్న భోజనం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నీటి ట్యాంక్ లను శుభ్రపరిచి,నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటి సరఫరా కొనసాగించాలని సఫాయి కార్మికులకు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రానికి వాష్రూమ్స్ స్థల పరిశీలన చేయడం జరిగిందని ప్రత్యేకంగా వాష్ రూమ్స్ కేటాయించే ప్రతిపాదన ఉందని తెలియజేశారు. అంగన్వాడికి అందిస్తున్న గుడ్లు, పోషకాహార అందిస్తున్న వస్తువుల గురించి ఆయా బుజి బాయ్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్,గ్రామ పాలనధికారి శ్రీనివాస్ ఆయా బుజ్జి బాయ్



ఏజెన్సీ వర్కర్ జెమినీ భాయ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

**బొమ్మరాస్ పేట అక్టోబర్ 22 ప్రజాజ్యోతి:**



జెడ్పిహెచ్ఎస్ బొంరాస్ పేట్ ఉన్నత పాఠశాలలోని 20మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వారి సహకారంతో ఎన్ఎంఎం స్ బుక్స్ అందజేసిన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ వారి బృందం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బుక్స్ వలన ప్రభుత్వ బడుల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ,బిసి మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఎంతో ఉపయోగమని భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించడంలో ఉపయోగపడుతుందని, NMMS ఎంట్రన్స్ లో ఉత్తీర్ణులు సాధించడం వలన ఉన్నత చదువుల కోసం స్కాలర్షిప్స్ ప్రభుత్వం అందిస్తుందని ,అనేక పోటీ పరీక్షలలో అంశాలు ఈ బుక్కుల ద్వారా అందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు బాకారం చంద్రశేఖర్ గౌరారం గోపాల్ అనిల్ కుమార్ బాకారం మల్లయ్య ఉపాధ్యాయులు రాములు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం తో పాటు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలఅభిషేకం

**-అభివృద్ధికి మారుపేరు మనోహర్ రెడ్డి అన్న**
**-హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**తాండూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:-**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లా చిత్రపటానికి యూత్ కాంగ్రెస్, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న బషీరాబాద్ - కరణ్ కోట్ రోడ్డు పనులకు రూ 30 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విజయం సాధించారని పేర్కొన్నారు. కరణ్ కోట్ గ్రామం నుండి బషీరాబాద్ మండల కేంద్రం వరకు సుమారు 12 కిలోమీటర్ల మేరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు గాను ప్రత్యేక జీవో జారీ చేసిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు టీ అనిల్ కుమార్, కరణ్ కోట్ గ్రామస్తులు, పార్టీ సీనియర్ నాయకులు కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సిఎం రేవంత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిల చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే జర్నప్ప, కరణ్ కోట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి రాజు,శ్రీనివాస్ గౌడ్, టీ సుధాకర్, భరత్ కిషోర్, సునీల్, మొగులప్ప , శివకుమార్ , సుదీర్ , అల్తఫ్, పీర్ అహ్మద్, ఇమ్రాన్, వెంకటేష్, దుర్గప్ప, వేణు, సురేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వికారాబాద్లో జాబ్ మేళా

**-వికారాబాద్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):**

ప్రముఖ అంతర్జాతీయ సెక్యూరిటీ అయినా జి4ఎస్ సెక్యూరిటీ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ లోని ఐటిఐ క్యాంపస్ ఆవరణలో ఉన్న జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ గురువారం ఉదయ%శీ% 10:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి4ఎస్ సెక్యూరిటీ ప్రైవేటు కంపెనీలో సుమారు 100 (సెక్యూరిటీ గార్డ్స్, ఎస్కార్ట్ గార్డ్స్) పోస్టులు ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు అబ్బాయిలు మాత్రమే అర్హులని తెలిపారు. పదవ తరగతి, అంత కంటే ఎక్కువ విద్యా అర్హత కలిగి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉద్యోగాలు హైదరాబాదులోని నానక్ రాంగూడ కోకాపేట డిఎల్ఫ్ భవనంలో 8 గంటల 26 పని దినాలు ఉంటాయని చెప్పారు. నెల జీతం రూ.17000 నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 కు ఫోన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):**

వికారాబాద్ పోలీస్ స్టేషన్, టాస్క్ఫోర్స్ పోలీస్ అధికారులు కలిసి వికారాబాద్ టౌన్ పీఎస్ పరిధిలోని కొంపల్లి గ్రామంలోని ఓ ఫామ్హౌస్లో దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడు మంది సభ్యులను అదుపులోకి తీసుకోని వారి నుండి 19,250 రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు, కారు, 2 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏడుగురిపై పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నూతన ఉపాధ్యాయులను సన్మానించిన

**-మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దస్తయ్య గౌడ్**



**బషీరాబాద్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శ్రీమహాదేవలింగేశ్వర టెంపుల్ దగ్గరమంగళవారంరోజు నూతనంగా ఎన్నికైనటువంటి 2024 ఉపాధ్యాయులకు,కయ్యం సంజీవరెడ్డి, కరణ్ కోట్ ఎల్లప్ప, రమేష్ మరియు గ్రామ సీనియర్ ఉపాధ్యాయులకు రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి,రాములు, శ్రీనివాస్ ను,ఘనంగా బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దస్తయ గౌడ్, ఆధ్వర్యంలో మండల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునీందర్ రెడ్డి, వీరారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పూలమాల శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ కష్టపడి చదువుతేనే ఫలితం దక్కుతుందని వారు ఏ విధంగా కష్టాన్ని అనుభవించారు చెప్పేవారు లేకపోతే ఎంత చదివిన గాని ముందు వెళ్లలేక పోతాం అప్పటి పరిస్థితుల్లో మాకు ఏ ఒక్కరు చెప్పలేకపోయారు ఇప్పుడు మొబైల్ ద్వారా అన్ని తెలుసుకోవడం జరుగుతుంది మన గ్రామం నుండి సుమారుగా 10 మంది ఉపాధ్యాయులుగా ఉన్నాం కానీ అందరం ఒకే వృత్తి కాకుండా వేరే వేరే డిపార్ట్మెంట్స్ చాలా ఉన్నాయి వాటిని ఎంపిక చేసుకొని చదవాలని ఇప్పుడున్న యువతకు సూచించారు. వారి అనుభవాలను వివరించే అందరికి అర్థం అయ్యేటట్లు ఏ విధంగా కష్టపడితే ఏ విధంగా ఉంటుందని ముందుకు వెళ్తామని ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాములు,రఘునాథ్ రెడ్డి, అంజిలప్ప, వెంకట్ రెడ్డి, జగదీష్, కళ్యాణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పోషప్ప, తుకారం,జయప్రసాద్, ఖాజమీయా, బుజ్జప్ప, పరశురాం మహేష్, కమలాకర్, రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అంబయ్య గౌడ్



**కొడంగల్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మంగళవారం కొడంగల్ తమ స్వగృహానికి విచ్చేసిన సందర్భంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ డైరెక్టర్లు ఆసిఫ్ ఖాన్ , శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మర్యాదపూర్వకంగా ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షునిగా ముత్యప్ప.



**కొడంగల్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్::**

పరిగిలో జరిగిన సర్వసభ్య సమావేశం లో ముత్యప్ప టీచర్ ని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని . గతం లో అధ్యక్షునిగా ఉన్నT. వెంకటయ్య చనిపోవడం వలన ఆ స్థానం లో ముత్యప్ప ని ఎన్నుకోవడం జరిగిందని . జిల్లాలోని వివిధ మండలాల లోని ప్రాథమిక సభ్యులు, సీనియర్ సభ్యులు సమావేశం లో పాల్గొని ఎన్నుకోవడం జరిగిందని అంబేద్కర్ విజ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు . ఎన్నికైన జిల్లా అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు ముత్యప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ యొక్క ఆశయాలను కాపాడాలని, ఆయన చూపిన బాటలో అందరూ నడవాలని, నేటి సమాజం లో ఎస్సీ ఎస్టి , బిసి బడుగు బలహీన వర్గాల పైన జరుగుతున్న అన్యాయాలను ఎదురించాలని, అంబేద్కర్ వాదులు అందరూ ఐక్యంగా సామాజిక స్ఫృహతో పని చేయాలని, అంబేద్కర్ గారు ఊహించిన సమ సమాజం కొరకు తోడ్పడాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస్ , వేదిక సీనియర్ సభ్యులు బి. వెంకటయ్య, K.నర్సింలు,p.వెంకటయ్య,R నర్సింలు, నరసింహ,K.యాదయ్య, రాములు, J యాదయ్య మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో అకస్మాత్తుగా పలు గ్రామాలను సందర్శించిన





**-అడిషనల్ కలెక్టర్ ఎం సుధీర్**

**బషీరాబాద్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలు పర్వత్ పల్లి,దామర్ చెడ్, కొత్లపూర్, ఎక్మాయి,బషీరాబాద్ గ్రామాలను మంగళవారం రోజు వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది, పర్వత్ పల్లి గ్రామంలో అకస్మాత్తుగా అంగన్వాడి సెంటర్,అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీచేశారు. దామర్ చెడ్ గ్రామంలో మంచినీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలపడంతో విలేజ్ సెక్రెటరీ తో మాట్లాడి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని పేర్కొనడం జరిగింది. అక్కడినుంచి కొత్లాపూర్ గ్రామానికి వెళ్లి సిసి రోడ్డును పరిశీలించి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు చక్కటి బోధన అందించాలనిసూచించారు, ఎక్మాయి గ్రామానికి వెళ్లి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల గురించి పలు అభివృద్ధి విషయాలపై మాట్లాడడం జరిగింది. బషీరాబాద్ మండల కేంద్రంలో వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న బోర్ మోటార్ ను సందర్శించడం జరిగింది, వివిధ గ్రామాల్లో సమస్యలను గతంలో వేసినటువంటి సిసి రోడ్లను అమ్మ ఆదర్శ పనుల గురించి,వాటికి నిధులు వచ్చినయా లేదా అని తెలుసుకొని



ఏ పనులకైతే నిధులు రాలేవు అటు నిధులు వచ్చేటట్లు చూస్తానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, మండల తాసిల్దార్ వెంకటేష్ పంచాయతీరాజ్ శాఖడి ఈ, మిషన్ భగీరథ ఏఈ మండల సీనియర్ అసిస్టెంట్ షేర్ ఖాన్, పలువురు అధికారులు వివిధ గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

**కొడంగల్ అక్టోబర్ ఈరోజు 22 ప్రజా జ్యోతి న్యూస్ :**



ప్రభుత్వ బాలికల, జి సి పి ఎస్ పాఠశాలను, అంగన్వాడి పాఠశాలలను , బాలికల, బాలుర వసతి గృహాలను పరిశీలించారు. అనంతరం కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల కాడ కార్యాలయంలో విద్య వ్యవస్థలో పూర్వ ప్రాథమిక విద్య, ఉన్నత విద్యపై రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి , కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, సిహెచ్ వెంకటేష్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిఇఓ రేణుక దేవి, ఐసిడిఎస్ అధికారుల తో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు, కోడంగల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, జి సి పి ఎస్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారనే వివరాలను ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు, బాలాజీ నగర్ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని అక్కడి నుండి విద్యార్థులను బాలికల పాఠశాలకు మార్చడంతో మొత్తం విద్యార్థులు వెయ్యి మంది ఉంటారని ఉపాధ్యాయులు తెలిపారు. అంగన్ వాడి కేంద్రంలోని విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులకు నోటు పుస్తకాలు





అందించారు, అంగన్వాడి కేంద్రానికి వస్తున్న సరుకులను పరిశీలించారు.సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణా పనులు ప్రారంభమయ్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి.ఎంఈఓ రాంరెడ్డి. ఉపాధ్యాయులు అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి






వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 22(ప్రజా జ్యోతి): ఖరీఫ్ 2024-25 సంవత్సరం వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలులో వానా కాలం 2024 - 25 ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ -ఎ రకానికి రూ 2,320 లు సాధారణ రకానికి రూ. 2,300 లు సన్న రకానికి అదనంగా రూ 500లు చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోళ్ల కేంద్రాల వారు సన్న రకం ధాన్యం గుర్తించడంలో ఎఇఓ, ఎఓ, వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రంలో సన్న ధాన్యం నింపు గోనె సంచులకు ఎర్ర దారంతో కుట్టి వేయాలని, "ఎస్" అనే అక్షరం ముద్రించాలని ,దొడ్డు ధాన్యం నింపు గోనె సంచులకు ఆకుపచ్చ దారంతో కుట్టాలన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలని, జిల్లాలో మొత్తం 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 18 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రంలో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. . ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వరి ధాన్యం సేకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏ విధంగా గుర్తించాలనే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఓ శ్రీనివాస్, డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, మార్కెట్టింగ్ అధికారి సారంగా పాణి , డిసిఓ నాగ లింగాచారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , ఐకేపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ సభ్యులు పల్లపు విఘ్నేశ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో ఎమ్మెల్సీ అలుగుపల్లి నర్సిరెడ్డి గారి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పగ్గిల్ల వెంకటేష్, జంగిలి దాసు, జంగిలి అనిత లు అనారోగ్య కారణాల వల్ల హాస్పిటల్ చేరినారు. అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలిఫ్ ఫండ్ ద్వారా పగ్గిల్ల వెంకటేష్ కు 51000 వేల రూపాయలు, జంగిలి దాసు కు 15500 రూపాయలు, జంగిలి అనిత కు 18000 వేల రూపాయల చెక్కుల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు,శాఖ కార్యదర్శులు జంగిలి రాజశేఖర్, సిపిఎం నాయకులు సిహెచ్ సురేష్, జంగిలి దాసు, గుడాల బిక్షపతి, మాజీ వార్డు మెంబర్ దేవరకొండ ఇందిర, యువజన సంఘం నాయకులు ఉడుతల గోపి, దేవరకొండ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి సీఎంప్రత్యేక చొరవ

**-సీఎంకి తాండూర్ ఎమ్మెల్యే కిప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యం రోహిత్ మహారాజ్**

బషీరాబాద్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి



వికారాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పేరిట జీవోలు విడుదల హుడా పరిధిలో నాలుగు మున్సిపాలిటీలకు 493 గ్రామాలు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారుచేసి తాండూర్ రోడ్లకు 227. 8 కోట్లు మంజూరు అధికారికంగా జీవోలు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మంగళవారం రోజు ఎం రోహిత్ మహారాజ్ వారు నివాసం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏం రోహిత్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 227.8 కోట్లు మంజూరు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చొరవతో తాండూర్ రోడ్లకు మార్గశ ఏర్పడిందనిఅన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమమే అంటూ అభివృద్ధికి జోడెద్దుల తాండూర్ ప్రగతికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అని అన్నారు.బషీరాబాద్ కరణ్ కోట్ వరకు 12 కిలోమీటర్లకు 30, కోట్లు మహబూబ్నగర్ చించలి రహదారిలో భాగంగా తాండూర్ పట్టణంలో నాలుగు కిలోమీటర్లకు డబుల్ లైన్ ఫోర్ లైన్ రోడ్ విస్తరణ మరియు బ్రిడ్జి పనులకు 35 కోట్లు తాండూర్ వికారాబాద్ 39 కిలోమీటర్ల రహదారి కై 101 కోట్లు బీటి రోడ్లకు నియోజకవర్గ పరిధిలో సి ఆర్ ఆర్ గ్రాండ్ కనెక్షన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులు బొంకూర్ రుక్మాపూర్ 156 లక్షలు, బండమీదిపల్లె రొంపల్లి 177 లక్షలు పిడబ్ల్యుడి రోడ్ రుక్మాపూర్ రైల్వే స్టేషన్ వయా అన్న సాగరం 167 లక్షలు టెండర్ ప్రక్రియ ఉన్న రహదారులకు 56.8 కోట్లు యాలల్ మండల పరిధిలో తొమ్మిది పనుల గాను 15.12 కోట్లు

బషీరాబాద్ మండల పరిధిలో నాలుగు పనుల గాను 6.20 కోట్లు

తాండూరు మండల పరిధిలో 10 పనుల గాను 16.30 కోట్లు పెద్దేముల్ మండల పరిధిలో 16 పనులకు గాను 19.18 కోట్లు పలు మండలంలో పనులకు రోడ్ల కు మహార్దశ పట్టిందని మండల వ్యాప్తంగా పలు గ్రామాల రోడ్ల అభివృద్ధికి 36.20 కోట్లు మంజూరైన అని అన్నారు. బషీరాబాద్ జీవన్గి కరణ్ కోట్ రోడ్డుకు రూపాయల 30 కోట్లు గొట్టిగా కాలన్ కోడంగల్ తాలూకా పాటమీది పల్లె రోడ్డుకు 87.50 లక్షలు నవాంద్గి కర్ణాటక రాష్ట్రం అల్లకోడ్ తెలంగాణ లిమిట్స్ వరకు లింకు రోడ్డు అభివృద్ధికి 101.50 లక్షలు,నవాంద్గి శివాలయం పంప్ హౌస్ వరకు 56 లక్షలు,జీవన్గి మంతటి మధ్య రోడ్డు అభివృద్ధికి 375 లక్షలు మంజూరైనట్లు రోహిత్ మహారాజ్ తెలిపారు ఈ పనులను వెంటనే ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్ మునీర్ సాయిల్ గౌడ్ సిద్దు నరేష్ చౌన్ విశ్వనాథం ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయండి

**-ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మూలి మహేష్**

**-ఈనెల 29న హలో మాదిగ చలో తుక్కుగూడ**



యాచారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు హలో మాదిగ చలో తుక్కుగూడ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మూలి మహేష్ కోరారు. ఆయన మంగళవారం యాచారంలో మాట్లాడుతూ.. ఈనెల 29న తుక్కుగూడలో మధ్యాహ్నం జరగనున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగ నిరుద్యోగులకు చేసిన మోసానికి నిరసనగా మహాసభ జరగనుందని అన్నారు. మహాసభలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎమ్మెస్ఎఫ్, వీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ ఉద్యోగులు, నిరుద్యోగులతో పాటు అన్ని గ్రామాల నుంచి మాదిగలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- జిల్లా కార్యవర్గ సభ్యులు బి మధుసూదన్ రెడ్డి
- మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా
- చింతపట్లలో సిపిఎం గ్రామ శాఖ మహాసభలు
- నూతన శాఖ కార్యదర్శులుగా సిహెచ్ సత్యం, గిరికాంత్





**యాచారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యలు పరిష్కరించకుండా వాటిని విస్మరిస్తూ ప్రభుత్వాలు చోద్యం చూస్తూ కాలయాపన చేస్తున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. చింతపట్లలో మంగళవారం సిపిఎం గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. పాల్గొన్న వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అణగారిన వర్గాలు, మహిళలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఈ ప్రాంతంలోని పేద ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, రాక అవస్థలు పడుతున్నారని ప్రజల అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన శాఖ కార్యదర్శులుగా సిహెచ్ సత్యం, కుంటి గిరికాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పీరాటి వెంకటయ్య, సభ్యులు ఎం రమేష్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి అధునాతన రోబోటిక్ మోకాలి మార్పిడి

-అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజీ రెడ్డి

**ముషీరాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :**



మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న లక్షలాది మంది జీవన నాణ్యతను మెరుగు పరచడం కోసం సకాలంలో వైద్యం, వినూత్న పరిష్కారాల ప్రాముఖ్యతను అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజీ రెడ్డి వివరించారు. మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ చాలా మంది వ్యక్తులను వారి వయస్సు పెరుగుతున్న కొద్దీ ప్రభావితం చేస్తుందన్నారు. కొత్త సాంకేతికతలు అందుబాటులోకి వచ్చిన తరుణంలో ఈ శస్త్రచికిత్సలను మునుపెన్నడూ లేనంత సులభంగా చేస్తున్నాయన్నారు. రోబోటిక్-అసిస్టెడ్ సర్జరీ సాంకేతికతతో, సర్జన్లు మోకాలిని త్రీ-డీలో మ్యాప్ చేయడానికి రోబోటిక్ సిస్టమ్‌లను ఉపయోగిస్తారని తెలిపారు. ఫలితంగా తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడమే కాకుండా మోకాలు మరింత సహజంగా అనిపిస్తుందన్నారు. శస్త్రచికిత్స జరిగిన తరువాత నెలలు కాకుండా రోజుల వ్యవధిలోనే నడవగలగడం జరుగుతుందన్నారు.

# జిన్నారం పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ






-ప్రతి పిటిషన్ ఆన్లైన్ లో నమోదు చేయాలి, పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలి

-అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్స్ లో ఉండాలి

-ఆన్లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్

**సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



జిన్నారం పోలీసు స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. పరిసరాలు, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు ఉండవలసిన కనీస వసతులు మరియు సిబ్బందికి బ్యారెక్స్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ.., రోజువారి పిటిషన్లను ఆన్లైన్లో నమోదు చేయాలని, పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో నాణ్యమైన దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని యస్.హెచ్.ఒ కు సూచనలు చేశారు. తరచూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు మరియు భూసంభందిత చీటింగ్ వంటి అంశాలపై వివిధ గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతిరోజు వెహికల్ చెకింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా నేరాల నియంత్రణ, నేర దర్యాప్తులో తోడ్పడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని సూచనలు చేశారు. అనంతరం జిన్నారం సర్కిల్ పరిధిలో గుమ్మడిదల గ్రామంలో నిర్మిస్తున్న గుమ్మడిదల నూతన పోలీసు స్టేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, అన్నిరకాల వసతులతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, హేటిరో హెచ్.ఆర్ మేనేజర్ కృష్ణ రెడ్డి, అదనపు హెచ్.ఆర్ మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్, ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేసి, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలి





-యునిఫార్మ్ సర్వీస్ లో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం, 9-నెలల ట్రైనింగ్ జీవితకాలం ఫిట్ గా ఉండటానికి తోడ్పడుతుంది

-జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ సందర్శనలో ట్రైనీ కానిస్టేబుల్ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ మంగళవారం నాడు సందర్శించారు . ఈ సందర్భంగా ట్రైనీ కానిస్టేబుల్స్ తో ఎస్పీ మాట్లాడుతూ.. 9నెలల బేసిక్ ట్రైనింగ్ పూర్తి కావస్తున్న సందర్భంగా ఫైనల్ ఇండోర్ మరియు అవుట్ డోర్ పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అవ్వాలన్నారు. ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మీ మీ జిల్లాలో పూర్తి స్థాయి పోలీసు కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేసి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నపుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. చెడు అలవాటులకు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ విషయమై మనకు ఏది అవసరం, ఏది అనవసరం అని గుర్తెరిగి ముందడుగు వేయాలని అన్నారు. అనవసర లోన్స్ వంటి వాటి జోలికి వెళ్లి అప్పుల పాలు కావద్దని ట్రైనీ కానిస్టేబుల్స్ కు జిల్లా ఎస్పీ గారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. డీటీసీ ప్రిన్సిపల్ ఎ.సంజీవ రావ్, వైస్. ప్రిన్సిపల్ రమేష్ డియస్పి, ఆర్.ఐ. శ్రీనివాస్, ఇండోర్, అవుట్ డోర్ ఇన్స్ట్రక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర ప్రభుత్వ ఆర్ ఐటీఐ లో ప్రవేశాలకు దరఖాస్తులకు అవకాశం దరఖాస్తు లకు చివరి గడువు ఈనెల 30

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లాలోని హత్నూర ప్రభుత్వ ఆర్ ఐ.టి.ఐ.లో ప్రవేశాల కోసం 30 అక్టోబర్ 2024 వరకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 172 సీట్ల కు గాను 113 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 30 తేది దరఖాస్తుల కు చివరి గడువైనందున ఆసక్తి ఉన్న విద్యార్థులు తక్షణం తమ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హత్నూర ఆర్ ఐ టి ఐ లో ప్రాధాన్యత కలిగిన కోర్సులు ఈ టెక్నాలజీ ఆధారంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. హత్నూర ఐ.టి.ఐలో విద్యార్థులకు వివిధ ఆధునిక (ఏటీసీ ) కోర్సులు అందించబడుతున్నాయన్నారు. అందులో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (ఒక సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్ (ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ (ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సి.ఎన్.సి. మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు),మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు), ఈ



కోర్సులు విద్యార్థులకు ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు . సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ పొందిన విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి (10th class) ఉత్తీర్ణత తో ఈ కోర్సులకు అర్హతగా పరిగణించబడుతుందన్నారు.విద్యార్థులు తమ ఎస్.ఎస్.సి. మెమో, టీసీ (ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్), కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్,ఆధార్ కార్డు వంటి పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూ కి హాజరు కావచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అడ్మిషన్ సంబంధిత వివరాలు, ప్రాసెసింగ్ కోసం హత్నూర ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ను ఫోన్ నెంబర్ 9963004960 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## మెట్రో మార్గం ఫ్లైఓవర్ సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం: ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం,ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన టి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం,ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ కోరారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం, ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గతంలో శాసన సభ సమావేశాలలో నేను మాట్లాడిన సంగతి విదితమే నని,వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు అదే స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో ప్రజారవాణాను విస్తృత పరచాలనే ఉద్దేశ్యంతో,నగరం ఎంత పెరిగినా..ఎన్ని పరిశ్రమలు వచ్చినా.. లక్షలాది మంది ప్రజలు వచ్చినా తట్టుకునేలా.. విశ్వనగరంగా ఎదగడానికి, అన్నిహంగులతో కూడిన నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దేందుకు మెట్రోను నగరం నలువైపులా విస్తరించాలని ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి



తీసుకురావాలని, ఈ రోడ్డు మీద మియాపూర్ చౌరస్తా,ఆల్విన్ చౌరస్తా ల మీదుగా నిత్యం రోజు వారిగా లక్ష కు పైగా వాహనాలు ప్రయనిస్తున్నాయి అని,ఈ టాఫిక్ ఇక్కట్లు తప్పడానికి రెండు చౌరస్తాల మీదుగా ఇస్నాపూర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని, ఈ విధానం ద్వారా నిర్మాణం సాఫీగా సాగునని, స్థలం సేకరణ, భవనాల తొలగిపు వంటి ఇతర అంశాలు అవసరం ఉండదు అని తక్కువ ఖర్చుతో త్వరితగతిన నిర్మాణం జరుగునని,ఫ్లై ఓవర్ నిర్మాణము సులభతరం అవుతుంది అని, వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ లు లింక్ రోడ్లు వంటి అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ మంత్రి దుద్దిళ్ల బాబు గారికి తెలియచేసారు.మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగినది.

# నవ సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యం కావాలి

-టీపీవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు సతీష్ కుమార్, ప్రసన్న కుమార్

బాలానగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరసింహారాజును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి, భారిన పడకుండా యువజన సంఘాలు యువతకు పలు అంశాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని బాలానగర్ సిఐ టీ.నరసింహ రాజును కోరారు. ఆయా అవగాహన సదస్సుల్లో మమ్మల్ని భాగస్వాములను చేసి మనమంతా కలిసి ఒక మంచి సమాజం కోసం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే టీపీవైఎఫ్ సంఘం చేపట్టబోయే నవ సమాజ మార్పుకోసం సమాజ నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు పోలీసు సిబ్బంది నుండి అందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నర్సింగ్ రావు (చిట్టి), అఖిల్, సంతోష్, శివ, రాజు, అభిలాష్, దివాకర్, విక్రమ్, చెన్నయ్య, మహేష్, ప్రకాష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ టి యూ హెచ్ ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పురుషుల జట్టు ఎంపిక



పర్యవేక్షించిన సెక్రటరీ ప్రొఫెసర్ యన్ దిలీప్, ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్..

కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :

జేఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీ లో క్రాస్ కంట్రీ పురుషుల జట్టును ఎంపిక చేశారు. ఈ సెలక్షన్స్ ను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్ దిలీప్, ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు మంగళూరు యూనివర్సిటీలో ఆల్ ఇండియా చాంపియన్ షిప్ లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 19వ న జరిగే ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ లో ఈ జట్టు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికలో వివిధ కళాశాల ఫిసికల్ డైరెక్టర్స్, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :

శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ నగర్ కాలనీలో రూ. 17 లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జగదీష్, నాగభూషణం, మల్లేష్, సంతోష్ బిరాదర్, భూమి, నాగేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలి



అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం అంటువ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అందుకు పరిసరాల పరిశుభ్రతల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని నరసింహారావు నగర్ లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శానిటేషన్ నోడల్ అధికారి పున్నా నాయక్ తో కలిసి కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటిలో పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా స్వచ్ఛ ఆటోలో వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాల్లో రోడ్ల పక్కన చెత్త పేరుకు పోతే ఈగలు దోమలకు ఆవాసంగా ఏర్పడి అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, కాలనీవాసులు శేఖర్ రెడ్డి, శానిటేషన్ జవాన్ యాదయ్య, సూపర్వైజర్ మధు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన యువతీ ఆదృశ్యం



మొయినాబాద్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల కేంద్రంలోని హిమాయత్ నగర్ గ్రామంలో యువతీ కనబడుట లేదని తన తండ్రి పోలీసులకు పిర్యాదు చేసారు. వివరాలలోకి వెళితే 22.10.2024 నాడు సమయం 10:30 గంటలకు హిమాయత్ నగర్ గ్రామ నివాసి అయిన పొన్నం కుమార్ తన కూతురు అయిన వర్ష వయస్సు ( 21 )సంవత్సరాల. తన తండ్రి పిర్యాదుదారు చెప్పిన వివరాల ప్రకారం అతని కూతురుకి పెళ్లి సంబంధం కుదిరింది అని, తేదీ 27.10.2024 నాడు నిశ్చితార్థం చేయడానికి నిర్ణయం చేసుకున్నారు అని తెలిపాడు. కాగా సోమవారం అనగా 21.10.2024 నాడు ఉదయం 11:00 గంటలకు తన కూతురు షాపింగ్ కి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయటకి వెళ్ళి తిరిగి రాలేదు అని ఫిర్యాదుదారుడు పోలీసులకు తెలిపారు. తన కూతురు మొబైల్ కి కాల్ చేసిన ఫలితం లేదని స్విచ్ ఆఫ్ వస్తుంది అని తెలిపాడు. ఫిర్యాదుదారుడు వారి బంధుమిత్రులను మరియు స్నేహితులను చుట్టుపక్కల వారిని అడిగిన ఎలాంటి ఆచూకీ దొరకలేదు. ఇట్టి విషయంలో పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరువలేరు

-ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి...

-కార్యకర్తల సమన్వయ సమావేశంలో దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కూకట్ పల్లి డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, వేలకోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో మళ్ళీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగెత్తిపోయారని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్, జనరల్ సెక్రటరీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన సౌలభ్యం: చివరి అంచె వరకూ మెరుగైన సేవలు' అనే అంశంపై పంచాయతీ సమ్మేళన్





-సిరీస్ లో తొలి ప్రాంతీయ వర్క్‌షాప్: హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్డీ&పీఆర్‌లో నిర్వహణ

-ప్రతి పంచాయతీని సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవల కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-శ్రీ వివేక్ భరద్వాజ్, కార్యదర్శి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ

అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ(ఎన్ఐఆర్డీ&పీఆర్)లో 'జీవన సౌలభ్యం: చివరి అంచె వరకూ మెరుగైన సేవలు' అనే అంశంపై కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ నిర్వహించిన పంచాయతీ సమ్మేళనంలో తొలి ప్రాంతీయ వర్క్‌షాప్ జరిగింది. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పంచాయతీని సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో ఈ పంచాయతీ సమ్మేళనం ఒక కీలక మైలురాయిని సూచిస్తుందన్న ఆయన.. గ్రామీణ స్వావలంబనకు, ప్రజలు స్వచ్ఛందంగా పన్ను చెల్లించేందుకు సేవా భావంతో సమర్థవంతమైన సేవలను అందించడం కీలకమని చెప్పారు. నాణ్యమైన సేవలను పొందటానికి, ప్రజలు పన్నులు చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేయటానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని ఆయన వివరించారు. స్వయం సమృద్ధ ఆదాయం ద్వారా పంచాయతీలు స్వావలంబన సాధించడానికి వీలు కల్పిస్తుందన్నారు. విజయవంతమైన సేవలను అందించే పద్ధతులను కాగితాల్లో పొందుపరచాలని, ఇతర పంచాయితీలకు స్ఫూర్తినిచ్చేలా వాటితో పంచుకోవాలని తెలిపారు. సేవలందించటంలో ఆదర్శంగా నిలుస్తోన్న రాష్ట్రాల్లో అనుసరిస్తున్న నమూనా ప్రక్రియలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసేందుకు వాటితో కలిసి పనిచేయాలని కోరారు. గతంలో కంప్యూటర్లు అందుబాటులో లేని వివిధ రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీలకు 22,164 కంప్యూటర్లను అందించేందుకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉండటం గణనీయంగా మెరుగుపడుతుంది. 3,301 గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి కూడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇందులో కామన్ సర్వీస్ సెంటర్లు(సీఎస్‌సీలు) ఉంటాయని, క్షేత్రస్థాయిలో డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్డీ&పీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీ. నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సానుకూల మార్పును తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. "పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులను అత్యాధునిక పరికరాలు, సాంకేతికతో సన్నద్ధం చేయడం ద్వారా క్షేత్రస్థాయి నుంచే పరిపాలనా విప్లవానికి రంగం సిద్ధం చేస్తున్నాం" అని వ్యాఖ్యానించారు ఈ వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌లో నిర్వహించినందుకు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖకు తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ లోకేష్ కుమార్ డీఎస్ కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయితీ సమ్మేళనంలో నిర్వహించనున్న నాలుగు ప్రాంతీయ వర్క్‌షాప్‌లలో ఇది మొదటిది. సృజనాత్మక విధానాలపై చర్చించడం, క్షేత్రస్థాయిలో సేవలను పెంపొందించడం కోసం అనుభవాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కాగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, జార?ండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని.. సేవలను అందించడంలో సవాళ్లు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా జీవన సౌలభ్యం అనే ఇతివృత్తంతో చర్చాగోష్ఠులను నిర్వహించారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) అన్‌లైన్ ద్వారా సేవలను అందించేందుకు ఉపయోగపడే సర్వీస్ ప్లస్ ప్లాట్‌ఫామ్‌ను ఈ సందర్భంగా ప్రదర్శించింది. క్షేత్రస్థాయిలో కమ్యూనికేషన్, సేవలను అందించటాన్ని క్రమబద్ధీకరించడంలో కృత్రిమ మేధ, డిజిటల్ ప్రజా వేదికలకు(డీపీజీ-డిజిటల్ పబ్లిక్ గూడ్స్) ఉన్న సామర్థ్యాన్ని వాధ్వానీ ఫౌండేషన్, భాషిని, యునిసెఫ్‌లు చూపించాయి. సేవల సమర్థతను మదింపు చేయడానికి, మెరుగుపరచటానికి ఫ్రేమ్‌వర్క్‌లను అందించే.. గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందించే విషయంలో ప్రామాణికతలను నిర్ణయించటంపై ఎన్ఐఆర్డ&పీఆర్ ఒక సెషన్ నిర్వహించింది.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడికి జీవిత ఖైదు

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)**



కామంతో కళ్ళు మూసుకుపోయిన ఓ కామాంధుడు కూతురు వరుస అయ్యే మైనర్ బాలికపై పలుమార్లు హత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.అంజిరెడ్డి ఎస్సై కరుణాకర్ రెడ్డి తో కలిసి వివరాలను వెల్లడించారు. 2023 నవంబర్ 5 న ఒక ఫిర్యాదు అందిందని ఒక ప్రభుత్వ ఉద్యోగి తన దగ్గర విద్యనభ్యసిస్తున్న ఒక బాలిక ఆమె తల్లి చనిపోవడంతో ప్రస్తుతం ఆమె అబ్దుల్లాపూర్మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో నివసిస్తూ లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న మహమ్మద్ ఖాజా(44) వరుస సవతి తండ్రి అయ్యే వ్యక్తి సదరు బాలిక తీసి ఇవ్వమని అడగగా ఇదే విషయాన్ని ప్రభుత్వ ఉద్యోగి బాలికకు చెప్పగా ఆమె నిరాకరించింది. తన తండ్రి చెడ్డవాడు అని 2023 అక్టోబర్14 న దసరా సెలవులకు అని చెప్పి తాను అద్దెకు ఉండే కవాడి పల్లి గ్రామం లోని రూమ్ కు తీసుకువెళ్లి బలవంతంగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు తనకు తెలియజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకొని ఫిర్యాదు అందుకొని అబ్దుల్లాపూర్మెట్ పిఎస్ లో కేసు నమోదు చేసి సాక్షాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడికి తరలించే దర్యాప్తు పూర్తి అయిన తరువాత చార్జీ షీట్ దాఖలు చేశామన్నారు. ఈరోజు విచారణ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష నిందితుడు మహమ్మద్ ఖాజాకు జీవిత ఖైదు విధించడంతో పాటు 30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని, బాధితురాలికి ప్రభుత్వం నుండి 12 లక్షల రూపాయల సాయం అందుతుందని వారు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తును వేగవంతం చేసి నిందితుడికి శిక్షపడేలా కృషి చేసినందుకు రాచకొండ సిపి సుధీర్ బాబు, ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి అభినందనలు తెలియజేసినట్లు ఇన్స్పెక్టర్ బి.అంజిరెడ్డి తెలిపారు.

## వనపర్తి సీఐగా పదవి భాధ్యతలు చేపట్టిన మద్దెల క్రిష్ణ




**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):**

వనపర్తి సీఐగా మద్దెల క్రిష్ణ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. క్రిష్ణ హైదరాబాద్ లో సిఐడి ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు. వనపర్తి సిఐగా పనిచేసిన నాగభూషణ్ రావు హైదరాబాదుకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నీతి నిజాయితీ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని బాధ్యతయుతంగా విధులు నిర్వహించడంతో పాటు ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

# పీసీ జ్యూయెల్లర్స్ లిమిటెడ్ భారీ వృద్ధి

**- 797శాతంగా ఆదాయ పెరుగుదల నమోదు**

**హిమాయత్ నగర్,అక్టోబర్22(ప్రజాజ్యోతి) :**

భారతదేశంలోని వేగంగా విస్తరిస్తున్న ఆభరణాల రిటైల్ చైన్‌లలో ప్రముఖమైన పీసీ జ్యూయెల్లర్స్ లిమిటెడ్ సంస్థ 30సెప్టెంబర్2024తో ముగిసిన త్రైమాసికం, అర్ధవార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధుల పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం25లో మొదటి అర్ధభాగంలో వినియోగదారుల డిమాండ్, స్టోర్లకు వచ్చే కస్టమర్ కదలికలు గణనీయంగా మెరుగయ్యాయని, దీనివల్ల కంపెనీ టాప్‌లైన్, బాటమ్‌లైన్‌లో పాజిటివ్ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంపెనీ ఆదాయం రూ.505 కోట్లతో 1430శాతం వార్షిక వృద్ధి నమోదైందన్నారు. ఇబిఐటిడిఏ రూ.129 కోట్లు, పిబిటి రూ.124 కోట్లుగా అర్ధ వార్షిక ఆదాయం 797శాతం పెరిగి రూ.906 కోట్లు ఆర్జించిందని పేర్కొన్నారు. బ్యాంకులతో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి కంపెనీ ప్రవేశపెట్టిన ఓటీఎస్ ప్రతిపాదనను కన్సార్టియం 14 బ్యాంకులు ఆమోదించాయని, 30సెప్టెంబర్ 2024న కంపెనీ బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకుందని,ప్రమోటర్ గ్రూప్ సంస్థల నుండి ఈ పరిష్కారానికి అవసరమైన నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. పీసీ జ్యూయెల్లర్ 2005లో ప్రారంభమైనప్పటి నుండి వివిధ నగరాల్లో స్టోర్లను స్థాపించి వేగంగా ఎదుగుతున్న ఆభరణాల చైన్‌గా ఎదిగడం హర్షణీయమని పేర్కొన్నారు.

# పికెపిఎస్ తో కుదిరిన హెచ్ఎంఏ ఆగ్రో ఒప్పందం

**బంజారాహిల్స్,అక్టోబర్22(ప్రజాజ్యోతి) :**

హ్యాండిల్ ఫుడ్స్, ఆగ్రో ప్రొడక్ట్స్‌లో అగ్రగామిగా ఉన్న హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ (పికెపిఎస్)సెలంగర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తో ఒప్పందం కుదుర్చుకున్నదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మలేషియాలోని సెలంగోర్ రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందంపై సంతకం చేయబడినదని, ఎముకలు లేని గేదె మాంసం సరఫరా కోసం హెచ్ఎంఏ,పికెపిఎస్ మధ్య వ్యూహాత్మక ఉమ్మడి సహకారాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యంతో హెచ్ఎంఏ అంతర్జాతీయ విస్తరణలో ముఖ్యమైన దశను చేరిందని, ప్రత్యేకించి మలేషియా విస్తృత అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ ప్రాంతంలో కంపెనీ ప్రపంచ మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారతదేశం మలేషియా మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలను ప్రోత్సహిస్తుందని, వ్యవసాయ ఆహార ప్రాసెసింగ్ రంగాలలో పరస్పర వృద్ధిని ప్రోత్సహిస్తుందని, ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు ఇరు పక్షాలను సాధారణ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కోవడానికి అనుకూలిస్తాయని, మాంసం ప్రాసెసింగ్ సాంకేతికత సరఫరా సామర్థ్యంలో పురోగతిని మరింతగా పెంచుతాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజల సొమ్ము లూటీ

**- ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం.**

**-మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.**

**అచ్చంపేట అక్టోబర్ 22( ప్రజా జ్యోతి ):**



ప్రజల సొమ్మును కాంగ్రెస్ పాలనలో లూటీ చేస్తుందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అచ్చంపేటలో అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అచ్చంపేట నియోజకవర్గానికి అచ్చంపేట ఎత్తిపోతల పథకం కోసం శంకుస్థాపన నిర్వహిస్తే శిలాఫలకాలు తొలగించి పనులను నిర్వహించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని పేర్కొన్నారు. నిజంగా అచ్చంపేట ప్రజలపై ప్రేమ ఉంటే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అమలు కాని పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, నిజంగా ప్రజా ప్రభుత్వం అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. మా ప్రభుత్వంలో మైలారం మైనింగ్ ని నిలిపివేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అడ్డగోలుగా మైనింగ్ తవ్వకాలు జరుపుతూ వేలకోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. మైలారం గ్రామ ప్రజలు ధర్నాలు చేస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్ రమేష్ రావు, పార్టీ సీనియర్ నాయకులు అమినోదీన్, కేటి తిరుపతయ్య, బల్మూరు మండల సింగిల్ విండో చైర్మన్ జబ్బు నరసయ్య యాదవ్, పదర మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, రవీందర్, శంకర్ మాదిగ, షేక్ ఖలీల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్22:**

నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని నారాయణపేట ఆర్డీవో మధుమోహన్ స%శీ%బంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యా%శీ%టీ డ్రగ్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు జిల్లాలోని పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, జూనియర్, డిగ్రీ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సి ఐ శివశంకర్ మాట్లాడుతూ.. జిల్లాలోనీ అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలో నమోదైన కేసుల గురించి వివరించారు. ఇకపై జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీవో కోరారు. అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయ్, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి రాఘువేందర్ రెడ్డి, సత్యనారాయణ, డీ ఐ ఈ ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర క్షేత్రం పాలక మండలి సమావేశం

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో కొండపై వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర పాలక మండలి సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే సీబీఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ అభివృద్ధితోపాటు దేవాలయ ప్రాంగణంలో ఉన్నటువంటి పలు సమస్యల గురించి ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మాధవరెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్, వెంకటయ్య. ఆలయ అర్చకులు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినిలు,మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-అడిష్నల్ ఎస్పి సిహెచ్.రామేశ్వర్**

**నాగర్ కర్నూల్( టౌన్ ) ప్రజా జ్యోతి-అక్టోబర్ 22:**



నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలు గ్రామంలోని కేజీబీవీలో మహిళల రక్షణ మరియు చట్టాలపై పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్ మాట్లాడుతూ మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురి అయితే ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి అకతాయిల ఆట కట్టించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా భయపడకుండా ధైర్యంగా వచ్చి షీ టీం ను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం షీ టీం ఇన్చార్జి విజయలక్ష్మి




మాట్లాడుతూ ఈ సమాజంలో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపుల బారిన పడుతున్నారని అన్నారు. జాగ్రత్తగా ఉండాలి తప్ప అధైర్యపడవద్దని వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండా పోలీసులకు తెలుపాలని అన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడళ్లలో, చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పని చేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 సంప్రదించాలాన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి శశికళ,అధ్యాపకులు,విద్యార్థులు,షీ టీం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో మున్సిపల్ కమిషనర్

**-వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు**

**-రూ.20 వేలం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)**

:పెబ్బేరు కు చెందిన ఓ కాంట్రాక్టర్ రోడ్డు వర్క్స్,పెయింటింగ్ బిల్లులు మంజూరు కోసం కమీషనర్ ఆదిశేషు లంచం అడగగా..ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వగా రూ.20వేల రూపాయలను లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ వారి బృందంతో సోదాలు చేసినట్లు తెలియజేశారు.

# మాలల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి



**నాగర్ కర్నూల్ (టౌన్) ప్రజా జ్యోతి-అక్టోబర్ 22 :**

ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల ఉద్యోగ సంఘం నాయకుడు సామ రమేష్ అన్నారు. మంగళవారం గగ్గలపల్లి గ్రామంలో మాలల ఆత్మ గౌరవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల యాదయ్య,చింతపల్లి కురుమయ్య, మధ్యల చంటి తదితరులు పాల్గొన్నారు.

# తాడూరు నూతన ఎస్సైగా గురుస్వామి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 22:**

తాడూరు మండల నూతన ఎస్సైగా గురుస్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు తాడూరు ఎస్సైగా పనిచేసిన మహేష్ గద్వాల జిల్లా ఉండవల్లికి బదిలీపై వెళ్లడంతో నూతన ఎస్సైగా గురుస్వామి తాడూరుకు బదిలీపై వచ్చారు. గురు స్వామి ఇదివరకు అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండల ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు.

## 2021 సంవత్సరంలోపు గ్రాడ్యుయేట్స్ కంప్లీట్ అయిన యువత

- ఓటు నమోదు చేసుకోవాలి ఎమ్మార్వో సరిత



నంగునూరు ప్రజాజ్యోతి :

ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ నేపథ్యంలో నంగునూరు మండలంలోని గ్రాడ్యుయేట్స్ 2021 సంవత్సరంలోపు కంప్లీట్ అయినవారు నవంబర్ 6 తేదీ లోపు ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో సరిత అన్నారు ఆన్లైన్లో నమోదు చేసుకున్నవారు కచ్చితంగా ఫిజికల్ అప్లికేషన్ గెజిటెడ్ సంతకం చే పిచ్చి ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాలని తెలిపారు

## కాంగ్రెస్ పాలనలో..పడకేసినా ప్రజా పాలనా



నంగునూరు ప్రజాజ్యోతి:

నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశం లో బీఆర్ఎస్ పార్టీ సిద్ధిపేట సోషల్ మీడియా ఇంచార్జి ఆకుబత్తిని రాము మాట్లాడుతూ రాష్టంలో సంక్షేమం విద్య వైద్యం అభివృద్ధి ఆగిపోయాయి అని విమర్శించారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ రంగం కూదేలై అయిందన్నారు.ప్రభుత్వం ప్రకటించిన హామీలు ప్రజలకు చేరే వరకు అను నిత్యం ప్రజల కోసం పోరాడుతాము అన్నారు ఈ కార్యక్రమంలో ని రాము. బీఆర్ఎస్ యువజన నాయకులు పాపి గారి నరేష్ కొండిల్లా రాజు తదితరులు పాల్గొన్నారు

## డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి

-10 మంది బడి బయటి పిల్లలను బడిలో చేర్పించిన సిఆర్పీ అశోక్

జహీరాబాద్, అక్టోబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మంగలంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గదక్ తండాలో గల పాఠశాలలో 2024-25 అకాడమిక్ సంవత్సరములకు సున్నా నమోదు ఉన్నందున మండల విద్య శాఖాధికారి, షేకపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శేఖాపూర్ కాంప్లెక్స్ కు చెందిన ఎం.అశోక్ సిఆర్పీ గాధక్ తండాలో ఇంటింటికి వెళ్ళి క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి బడి బయట 10 మంది పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాద్యాయురాలుకు ఇట్టి 10 మంది విద్యార్థుల యొక్క పూర్తి వివరాలతో పాఠశాలకు తీసుకెళ్లి అడ్మిషన్ చేయించారు. ఇంకా ఆ గ్రామంలో బడి బయటి 5 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం ఉంది. ఉపాద్యాయురాలు సహకారంతో సర్వే చేసి వారిని కూడా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్బంగా ఎం.అశోక్ సిఆర్పీ తెలిపారు

# శేర్ పల్లి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం





- అదనపు గదుల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలంటూ ఆదేశించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

- యువత అనుకుంటే ఏదైనా సాధ్యమవుతుంది

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

శ్రీరంగాపురం మండలం శేరుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గ్రామస్తుడు అయినటువంటి నాగరాజు తన సొంత నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ రకరకాల పూల వర్షాన్ని కురిపించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాఠశాలలో సరైన గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే అత్యవసరంగా రెండు గదులను వెంటనే నిర్మించాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు తాను చేస్తానని గ్రామస్తులు సూచించారు.విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే “యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్కు” శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దీంతో రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి మూడవ తరగతి నుంచి డిగ్రీ వరకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఈ ఎడ్యుకేషనల్ హబ్బులు ఉపయోగపడతాయని ఆయన వివరించారు.మహిళా సంఘాల బలోపేతం కోసం ఇప్పటికే అన్ని రకాల చర్యలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు దుస్తుల తయారీ ఆర్టీసీ బస్సులు కొనుగోలు మహిళా సంఘాల భాగస్వామ్యం లాంటి అనేక చర్యలు చేపట్టి తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధని డీజిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామస్తులకు సైతం తాగునీటి శుద్ధ జలాన్ని అందించేందుకు సహకరిస్తానని ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు.యువకులు ముందుకు వచ్చి గ్రామంలో మూకుమ్మడి శ్రమదాన కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దాంతో గ్రామానికి అత్యుత్తమ పురస్కారాలు చేత లభిస్తాయని ఆయన యువకులకు సూచించారు.కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ఎప్పుడు కూడా మరువకూడదని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన మన చిరునామా జన్మనిచ్చిన గ్రామమే అవుతుందని గ్రామానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించేలా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు ఉండాలని తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భారతి, ఎంపీడీవో రవి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజీమార్గమే రాజా మార్గం:జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ






నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్22:

రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో న్యాయమూర్తి మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని తెలిపారు.లోక్ అదాలత్ కు కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 28వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 6002 కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట డిస్టిక్ 14వ ర్యాంకు స్థానంలో ఉన్నాము అనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు తెలిపారు.ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు మరియు కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు.జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను చర్చించడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా డిసెంబర్ 14న జరగబోయే జాతీయ లోకాదాలత్ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఎస్పీ యోగేష్ గౌతమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ , అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ జకియా సుల్తానా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్,బాలప్ప, ఆర్డీవో ఆఫీసర్, మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీవిబి పాఠశాలలో ఖాళీ ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలి

**-ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి**

**రాయపోల్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**



రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవి పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉందని ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి అన్నారు అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి తాత్కాలిక ప్రతిపాదికన పనిచేసేందుకు స్థానికులైన మహిళలకు ఏడవ తరగతి చదివిన వారై, 300 మందికి వంట చేయగల సామర్థ్యం గల అనుభవం కలిగిన వారు అర్హులని రాయపోల్ మండల విద్యాధికారి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు . ఈ పోస్టు గాను రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో 23 తేదీ నుండి 29 వ తేదీ లోపు దరఖాస్తు తో పాటు పాస్ ఫోటో ,ఆధార్ కార్డ్ మరియు అనుభవం గల ధ్రువీకరణ పత్రాలు జతపరిచి కేజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కు అందజేయాలని పేర్కొన్నారు, తదనంతరం ఇంటర్వ్యూ డెమో నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. పైన పేర్కొన్న తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి తెలిపారు

# ప్రేమించిన ప్రియుడు దక్కడేమోనని

**- ప్రేమికురాలు ఆత్మహత్య**
**- అనంతసాగర్ లో ఘటన**

**జగదేవపూర్, అక్టోబర్22(ప్రజాజ్యోతి)**



తల్లిదండ్రులు ఇష్టం లేని వివాహం చేస్తున్నారని మనస్థాపానికి గురైన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అనంతసాగర్ గ్రామానికి చెందిన దాసరి మల్లమ్మ కొండయ్య దంపతులకు ముగ్గురు అమ్మాయిలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురుకు వివాహం జరగగా రెండవ కూతురు అర్చన (18) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నది. రోజు మాదిరిగానే తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం 10 గంటలకు పొలం వద్దకు వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి భోజనానికి రాగా ఇంట్లో తలుపులు దగ్గరగా పెట్టి ఉండడంతో ఎంత పిలిచిన డోర్లు తీయకపోవడంతో దారి వెంట వెళ్లేవారు వచ్చి తలుపులు పగులగొట్టి ఇంటి లోపలికి వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు అర్చన ఉరి వేసుకొని కనిపించింది. క్రిందికి దించి చూడగా అర్చన అప్పటికే మృతి చెందినది. కాగా అర్చన గతంలో గ్రామానికి చెందిన ఓ యువకునితో ప్రేమలో పడింది. ప్రేమ విషయం అర్చన ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు యువకుడు గ్రామంలో జులాయిగా తిరుగుతున్నాడని కుటుంబ సభ్యులు అర్చనను ఒప్పించి ఆమె మనసును మార్చారు. ఇటీవల అర్చన కుటుంబ సభ్యులు మరో పెళ్లి సంబంధం చూసి ఒప్పించడంతో పెళ్లికి అంగీకరించింది. ఇట్టి పెళ్లి విషయంలో అర్చన తీవ్ర మనోవేదన చెంది ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో దారుణం

**-నవజాత శిశువును వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి**



:సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ఒకరోజు వయసున్న బాబును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. హాస్పిటల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ హాస్పిటల్ లోని చిల్డ్రన్స్ వార్డులో ఒకరోజు వయసున్న బాబును వదిలి వెళ్లారు. ఉదయాన్నే గమనించిన హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు వెంటనే హాస్పిటల్ సూపర్డెంట్ శాంతి కి వివరాలు తెలియజేసి, ఆమె ఆధ్వర్యంలో ఎస్ ఎన్ యు వార్డుకు తరలించి బాబుకు చికిత్సను అందజేస్తున్నారు. ప్రస్తుతం బాబు ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్





**తొగుట అక్టోబర్22 (ప్రజా జ్యోతి):**

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని తోగుట పోలీస్ స్టేషన్ పరిధి లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తోగుట సిఐ లాతీఫ్, తోగుట ఎస్ఐ రవికాంత్ రావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వాడే గన్ గురించి మరియు పోలీస్ విధులు పోలీస్ స్టేషన్ లో ఉన్న గురించి అవగాహనా కల్పించినారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాద్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు



**నంగునూరు ప్రజాజ్యోతి**

:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన సాయి అనే వ్యక్తి తాను ఆత్మమత్యకు పాల్పడుతునట్లు టీఎస్ 24 యండి ఆకుల శ్రీనివాస్ రెడ్డి గ్రామ బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి కి విషయం తెలిపాడు భాస్కర్ రెడ్డి రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్ కు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న పోలీసులు సకాలంలో స్పందించి బాధితుడిని గుర్తించి అతడిని రక్షించిన ఘటన రాజగోపాల్ పేట స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై ఎండీ అసిఫ్ తెలిపిన వివరాల మేరకు నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన సాయి అనే వ్యక్తి అతను ఫ్యామిలీ ప్రాబ్లెమ్ తో బద్దిపడుగ గ్రామ శివారులో పురుగుల మందు సేవించినాడని సాంకేతిక ను ఉపయోగించి సాయి లొకేషన్ తెలుసుకొని బాద్దిపడుగ హై స్కూల్ వెనుకాల చెట్లల్లో ఉండగా అతన్ని గుర్తించి 108 అంబులెన్సు లొ చికిత్స కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ఎస్ఐ అసిఫ్ సకాలంలో సమాచారాన్ని ఇచ్చినందుకు బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి ని అభినందించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళ రెండు మేకలు మృతి





**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 22**

విద్యుత్ షాక్ తో మహిళ రెండు మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జాజితాండ గ్రామపంచాయతీలోని రామాలయం తండాలో మంగళవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే రామాలయం తండాకు చెందిన శోభ వరి పంటను పందుల బారి నుండి కాపాడుకునే నిమిత్తం పొలం చుట్టూ వైరు అమర్చారు మంగళవారం ఉదయం తండాకు చెందిన కాట్రోత్ బుజ్జి 38 రెండు మేకల తో పొలానికి వైరు వేసిన వైపు వెళ్లడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి బుజ్జి మృతి చెందగా రెండు మేకలు సహితం మృతి చెందాయి ఈ మేరకు కౌడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# గుండెపోటుతో మరణించిన సెర్ప్ ఉద్యోగి సీ సి నిర్మల

**(ప్రజా జ్యోతి) వంగూరు అక్టోబర్ 22**



వంగూరు మండలంలో సీ సి గా విధులు నిర్వహిస్తున్న నిర్మల (40) ఈ రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు నిర్మల మృతి చెందడం పట్ల వంగూరు మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్మల కుటుంబానికి సానుభూతి ప్రకటించారు నిర్మల మరణం బాధాకరమని చిన్న వయసులో నిర్మల మరణించడం తీరంలోటనే సెర్ప్ నగర్ బిజెపి నాయకులు సంతాపం ప్రకటించారు

# తూతూ మంత్రంగా మండల పరిషత్ ప్రత్యేక సమావేశం

**నంగునూరు ప్రజాజ్యోతి:**

మండల పరిషత్ ప్రత్యేక సమావేశం మంగళవారం రోజు ఎంపీడీవో లక్ష్మప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నంగునూరు మండలం స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారి డిపిఓ దేవ కి దేవి పాల్గొని మాట్లాడుతూ అధికారుల గైర్ హాజరు, అధికారులు సమయపాలన పాటించకపోవడంపై అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతి సెక్రటరీలు గ్రామపంచాయతీలో స్థానికంగా ఉన్న సమస్యల పట్ల, తడి చెత్త పొడి చెత్త, విధి దీపాలు నిర్వాహణ రక్షిత మంచినీరు సరఫరా, క్లోరినేషన్ పై సీరియస్ గా పని చేయాలని అన్నారు ,ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు వరి శాఖల పనితీరుపై సమస్యల పైన పనుల పురోగతిపై వివరించారు. ఎమ్మార్వో సరిత మాట్లాడుతా రేషన్ డీలర్ల ద్వారా నాణ్యమైన రేషన్ బియ్యం అందించడం జరుగుతుందని నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసి యువత ఓటు హక్కు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గ్రామాల నుండి యువత ద్వారామండల వ్యవసాయ శాఖ అధికారి గీత మాట్లాడుతూ ఇప్పటివరకు రైతు రుణమాఫీ మండలంలో 5108 మందిరైతులకు కి జరిగిందని ప్రభుత్వ రెండక్షల పైన వున్నా రైతులకు త్వరలో విడుదలవారీగా రుణమాఫీ వర్తిస్తుందని ఆధార్లో పాస్ బుక్ లో బ్యాంక్ అకౌంట్ లో పేర్లు తప్పుగా ఉండడం వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు వడ్ల కొనుగోలు రెండు రోజుల్లో ప్రారంభిస్తామని అన్నారు మండల విద్యాశాఖ అధికారి దేశి రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ ద్వారా పాఠశాలలో ఐహెచ్ఎల్,




వాటర్ సదుపాయం పెండింగ్ పనులు కంప్లీట్ చేయడం జరిగిందని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎలక్షన్ నేపథ్యంలో 2021 సంవత్సరంలోపు గ్రాడ్యుయేట్ కంప్లీట్ చేసుకున్న యువత అందరు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు హార్టికల్చర్ ఐసిడిఎస్, హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, మత్స్య శాఖ అధికారులు వారి పనితీరు, పెండింగ్ పనుల పురోగతి పైన వివరించారు ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ కొల రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడతో రైతులు ధాన్యాన్ని దళార్లకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారని ప్రభుత్వం, అధికారులు వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి




## -పోలీస్ స్టేషన్ లో.. ఓపెన్ హౌస్ సమావేశం

**కోహెడ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోహెడ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అభిలాష్,ఓపెన్ హౌస్ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. పోలీసు విధులు, పోలీస్ స్టేషన్ విధులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ గది, రైటర్ గది, లాకప్, రిసెప్షన్, అలాగే పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, కొత్త చట్టాలు, సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్ ఐ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్



నిబంధనలను పాటించాలన్నారు. సైబర్ నేరాల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ఎల్లవేళలా విధి నిర్వహణలో ఉంటారని ఎస్ ఐ తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ కావాలన్నా లేదా పోలీసు సహాయం కావాలన్నా (100) కాల్ చేయాలి. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రజలకు రక్షణగా పనిచేస్తున్న పోలీసులు సంఘ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని అన్నారు. విధి నిర్వహణలో మరణించిన వారి కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

# సిర్గాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్




- ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలి
- హిందూ దేవతలపై దాడులు సహించేది లేదు
- హిందువులపై పోలీసుల లాఠీచార్జి ఒక పిరికిపంద పని అన్నారు
- ఈ రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం
- ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం అయితే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు
- జై శ్రీరామ్ అంటూ హిందు సంఘాలు నాయకులు నిరసన



సిర్గాపూర్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)

:సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం శాంతియుతా వాతావరణంలో బంద్ కొనసాగింది. దీనికి ఇతర హిందూ సంఘాలు, వ్యాపార సంస్థలు మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఈనెల 13 అర్ధరాత్రి సమయంలో సికింద్రాబాద్? మోండా మార్కెట్? పోలీస్? స్టేషన్? పరిధిలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని కొందరు వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఎవరైతే ముత్యాలమ్మ విగ్రహ దాడి నిందితుడు సల్మాన్ సలీం ఠాకూర్ అలియాస్ సల్మాన్ 30 సం" ను ఉరి తీయ్యాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు హిందూ దేవుళ్ళ పై హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసంకు నిరసనగా హిందూ ధార్మిక సంఘాలు శాంతియుతంగా నిరసన తెలుపుతూన్నా క్రమంలో పోలీసులు హిందువులపై కర్కషత్వం వహించి లాఠీఛార్జ్ చేశారని, పోలీసుల లాఠీఛార్జ్?లో ఆందోళనకారుల్లో కొందరి తలలకు, ఇతర శరీరభాగాలకు గాయాలయ్యాయి. లాఠీఛార్జ్?లో తన ఎడమ చెయ్యి విరిగిందంటూ దుర్గా అనే యువకుడు నేలపై కూలబడ్డాడని బావోద్వేగం చెందారు. హిందూ దేవుళ్ళ పై దాడి చేసే వారిపై కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ ఇలాంటివి జరగవని, హిందువులకు రక్షణగా ఉంటుందని వాపోయారు. అలాగే అక్కడక్కడ హిందు సంఘాలు నిర్వహిస్తున్న బంద్ ను హిందువులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో హిందు సేన కార్యకర్తలు నాయకులు హిందు సేన యువకుల చిన్నారులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యంపై రైతులు దిగులు చెందద్దు

- ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది...
- అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిందని... అట్టి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం అన్నారు. మెదక్ జిల్లాలో ఎంత మేరా ధాన్యం తడిసిందో వ్యవసాయశాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారని, అట్టి నివేధికలను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఆయన సూచించారు.

# గాంధీ లో చికిత్స పొందుతు యువకుడు మృతి



కొల్చారం (ప్రజాజ్యోతి ).

తాగుడుకు బానిసైన యువకుడు కుటుంబ సభ్యులతో గొడవపడి పురుగుల మందు తాగి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏ ఎస్ ఐ తారా సింగ్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి సంగాయిపేట గిరిజన తండాకు చెందిన నేనావత్ గంసికి ముగ్గురు కుమారులు ముగ్గురు కూతురులు ఉన్నారు. కాగా చిన్న కొడుకు నునావత్ సుభాష్ వయస్సు 28 సంవత్సరాలు నిత్యం మద్యం తాగుతూ తిరుగుతూ ఉండేవాడు,ఇలా తాగుతూ జులాయిలా తిరుగుతూ ఉంటే మన సంసారం ఎలాగడుస్తది అని సుభాష్ భార్య షాను సంసారం విషయంలో గొడవపడితే మనస్థాపం చెందిన సుభాష్ ఇంట్లో ఎవరు లేనిది చూసి గుర్తు తెలియని పురుగుల మందు తాగి వాంతులు చేసుకోవడం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చనిపోయినాడు.మృతుని తల్లి గంసి పిర్యాది మేరకు ఏ ఎస్ ఐ తారా సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్ బారిన పడిన విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మెదక్ (ప్రజాజ్యోతి )

హవెలిఘనపూర్ ఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతి పూలె గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం విద్యార్థులకు విద్యుత్ షాక్ తగిలిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని పల్స్ హాస్పిటల్ కు చేరుకొని విద్యుత్ షాక్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించారు.ప్రమాదం ఎలా జరిగిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రజిత, వసంత, అనుష్క, గాయత్రి లు మాట్లాడుతూ పాఠశాలలో సార్ ఇనుప రాడ్ పాతుతుండగా సారుకు హెల్ప్ చేద్దామని మేము వెళ్ళాము కానీ ప్రమాదవశాస్తు ఇనుప రాడ్ విద్యుత్ తీగలకు తాకి షాక్ వచ్చి చేతులకు గాయాలైనట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భానుచందర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ ఏదైనా వర్క్ ఉంటే పాఠశాలలో వర్కర్లను పెట్టి చేయించాలని సూచించారు.



పిల్లలతో పని చేయించవద్దని హెచ్చరించారు. వీరి వెంట మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.